# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 2021
(ఆగస్టు 01-07)

bpni
putting child nutrition
at the forefront
of social change

WORLD BREASTFEEDING PROTECTION DAY
IBFAN
protecting breastfeeding
21 MAY

# తల్లిపాల సంస్కృతిని రక్షించుకుందాం:

## *దీనిని మన అందరి బాధ్యతగా తీసుకుందాం !*

### ఈ సంవత్సరం వారోత్సవాల లక్ష్యాలు

1. శిశు ఆహారం/పాల బాటిళ్లు పరిశ్రమల యొక్క విపరీత వాణిజ్య ప్రకటనల బారి నుండి తల్లి పాల సంస్కృతిని రక్షించుట కొరకు ప్రభుత్వాలు, పౌర సమాజ సంస్థలు మరియు ఆరోగ్య కార్యకర్తలలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం.
2. తల్లిపాల ప్రత్యామ్నాయాల చట్టం (ఐ.ఎం.యస్ చట్టం) సమర్థవంతంగా అమలు కావడం కోసం కృషి చేయడం.














# నేపథ్యం



తల్లి పాలు, శిశువులు/చిన్న పిల్లల మనుగడ, పోషణ, అభివృద్ధి మరియు తల్లి ఆరోగ్యానికి మూలస్థంబం లాంటిది. తల్లిపాల ప్రోత్సాహం  సమాజంలో స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.

బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వడం  అటు పిమ్మట అనువైన అదనపు ఆహారం ప్రారంభించి తల్లిపాలు రెండు సంవత్సరముల వయస్సు వరకు లేదా వీలైనంత కాలం కొనసాగించటం పిల్లలకు సరైన పోషక విధానం అన్న విషయం మనకు విదితమే. విజయవంతంగా తల్లిపాలివ్వడానికి తల్లులను శిశు ఆహారం పరిశ్రమల యొక్క వాణిజ్య పద్దతుల ప్రభావం నుండి రక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది. మరియు వారి పని ప్రదేశాల్లో, వారు ప్రసవించడానికి వచ్చే ఆసుపత్రులలో కూడా వారికి తగిన ప్రోత్సాహక సహకారాలు అందించడం అవసరం. ఈ దిశగా భారత ప్రభుత్వం అనేక విధాన చర్యలు తీసుకున్నప్పటికి వాటి అమలు తీరు ఆందోళన కలిగిస్తోంది.

తల్లిపాల సంస్కృతి రక్షణ గురించి ప్రస్తావించినప్పుడు బి.పి.ఎన్.ఐ వారి రెండు సంవత్సరముల " అండర్ అటాక్ " (Under Attack) 2021 నివేదికలో శిశు ఆహార పరిశ్రమ వారు తల్లిపాల గురించి తక్కువ చేసి చూపించడం స్పష్టంగా కనబడుతోంది.

తల్లిపాల ప్రత్యామ్యాయాలు, పాల బాటిళ్లు, శిశు ఆహారం (ఉత్పత్తి, సరఫరా, మరియు పంపిణీ నియంత్రణ) చట్టం 1992, సవరణలతో 2003 ఉన్నప్పటికి, చట్టం పైన విస్తృత అవగాహన మరియు అమలు లోపభూయిష్టంగా ఉండటం గమనార్హం.

# 5వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5 (NHFS-5) లో వెలువడిన శిశువులు మరియు చిన్న పిల్లల పోషణగణాంకాలు

శిశువులు మరియు చిన్న పిల్లల ఆరోగ్యవంతమైన పెరుగుదల, అభివృద్ధి మరియు తల్లుల ఆరోగ్యానికి తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత తెలిసినప్పటికి గణాంకాలు అంత ప్రోత్సాహకరంగా లేవు. ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5-1వ దశలోని 22 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల సర్వే ప్రకారం 88 % తల్లులు ఆసుపత్రులలో ప్రసవిస్తున్నారు. అందులో 51% మంది తల్లులు మాత్రమే పుట్టిన గంటలోనే తల్లిపాలు ప్రారంభిస్తున్నారు. 61.9% మంది తల్లులు మొదటి ఆరు నెలల కాలం తల్లిపాలు మాత్రమే ఇస్తున్నారు. 56% పిల్లలు మాత్రమే 6-8 నెలల్లో (సకాలంలో) అదనపు ఆహారం పొందుతున్నారు. వాస్తవానికి 6-23 నెలల్లో కేవలం 16.1% మంది పిల్లలు మాత్రమే వయస్సుకు తగిన ఆహారం పొందగలుగుతున్నారు. (Fig.1 చూడండి). దీని పర్యవసానంగా 26.9% మంది పిల్లలు తక్కువ బరువుతో (Under Weight) ఉన్నారు. 31.9% పిల్లలు వయస్సుకు తగిన ఎత్తు (Stunting) లేకుండా ఉన్నారు. 18.1% పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకుండా బలహీనంగా (Wasted) ఉన్నారు.
5.5% పిల్లలు ఉబకాయంతో ఉన్నారు. 88% తల్లులు ఆసుపత్రులలో ప్రసవించినప్పటికి, 51% మంది మాత్రమే ప్రసవించిన ఒక గంటలో తల్లి పాలు ప్రారంభించ గలుగుతున్నారు. దీని వలన శిశువులు అతిశ్రేష్టమైన పోషక విలువలు, మరియు వ్యాధి నిరోదక శక్తి ఉన్న ముర్రుపాలు పొందలేకపోతున్నారు. మొదటి గంటలో తల్లిపాలు ప్రారంభించే వారి సంఖ్య చూసినట్లైతే ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5 లో, ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-4లో (2015) కన్నా 2.5% తక్కువగా ఉన్నది. దీన్నిబట్టి చూస్తే తల్లిపాల సంస్కృతికి ఆటంకంగా వున్న ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరం ఉన్నట్లు గోచరమవుతున్నది.



Fig.1

# ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5లో విశిదమవుతున్న శిశువులు మరియు చిన్నపిల్లల పోషక విధానంలో తేడాకు గల కారణాలు

తల్లిపాలు మరియు అదనపు ఆహారం అందించే విషయంలో శిక్షణపొందిన ఆరోగ్య కార్యకర్తలు ఆసుపత్రులలో లేకపోవడం, శిశుఆహారం పరిశ్రమల వారి విపరీత వాణిజ్య ప్రచారం, పని ప్రదేశాలలో సహకార లోపము (ముఖ్యంగా పిల్లలను ఉంచడానికి క్రషలు లేకపోవడం) పెద్ద సంఖ్యలో అసంఘటిత రంగం లో మహిళలు ఉద్యోగం చేయడం మొదలగునవి ముఖ్య కారణాలు గా కనపడుతున్నాయి.

శిశు ఆహార పరిశ్రమల వారు తమ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తల్లితండ్రుల మనస్సును వాటి వైపు మళ్లించడానికి ఆధునిక సోషియల్ మీడియా లాంటి ప్రచార సాధనాలను ఉపయోగిస్తున్నారు. దురదృష్టవశాత్తు దీని వలన తల్లి పాలు ఇచ్చే వారి సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతున్నది. ప్రసవించిన వెంటనే బిడ్డను తల్లికి దూరంగా ఉంచడం (ముఖ్యంగా సిజేరియన్ ఆపరేషన్ తరువాత), ఇవి ఎక్కువగా ప్రైవేట్ రంగ ఆసుపత్రులలో కనపడే దృశ్యం.

ఈ ఆసుపత్రులలో శిక్షణపొందిన ఆరోగ్య సిబ్బంది లేకపోవడం ఒక ముఖ్య కారణం. ఈ ఆసుపత్రులలో తల్లి పాలకు బదులుగా తల్లి పాల ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం చాలా పెద్ద సవాలుగా మారుతోంది. ఇలాంటి పరిస్థితులలో అక్కడి తల్లులకు తగిన సహకారం కొరవడితే తల్లి పాలు ఇచ్చే వారి సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉన్నది



# ప్రస్తుతం భారత దేశం లో ఐ.ఎం.యస్ చట్టం అమలు తీరు

ఐ.ఎం.యస్ చట్టం ఎన్నో విధాలుగా ఉల్లంఘనకు గురి అవుతున్నది. ఐ.ఎం.యస్ పరిశ్రమల వారు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వ్లోగ్గింగ్ మొదలగు నూతన ప్రచార సాధనాల ద్వారా తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయటం జరుగుతోంది. దీని వలన తల్లి పాల ప్రత్యామ్నాయాల అమ్మకం / వాడకం పెరిగిపోతోంది.

బి.పి.యన్.ఐ సంస్థ వారి గడచిన రెండు సంవత్సరాల " అండర్ అటాక్ " నివేదికలో 33 చట్ట ఉల్లంఘనలు గమనించబడినది. తల్లి పాల సంస్కృతి పరిరక్షణకు బలమైన చట్టం ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఆసుపత్రులు మరియు సమాజంలో సరిగ్గా అమలు కావడం లేదని తెలుస్తోంది.

# ఐ.ఎం.యస్ చట్టంలోని నిబంధనలు మరియు ఉల్లంఘనలు

తల్లిపాల ప్రత్యామ్యాయాలు, పాల బాటిళ్లు, శిశు ఆహారం (ఉత్పత్తి, సరఫరా, మరియు పంపిణీ నియంత్రణ)  చట్టం 1992, సవరణలతో 2003 చట్టం




1. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి ఆహారం అయినా ఏ పేరు తో అయినా ప్రోత్సహించడం




2. చట్ట పరిధిలోని తల్లి పాల ప్రత్యామ్నాయాలు, పాల బాటిళ్లు మరియు శిశు ఆహారాలను టెలివిజన్, వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, జర్నల్స్, ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, రేడియో, కర పత్రాలు మొదలగు వాటి ద్వారా ప్రచారం చేయటం

3. పరిశ్రమల వారు లేదా వారి ప్రతి నిధులు తల్లి పాల ప్రత్యామ్నాయాలు పాల బాటిళ్లు శిశు అహరములను, వాటి నమూనాలను ఎవరికైనా లేక గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ప్రత్యక్షంగా అందించటం






4. తల్లి పాల ప్రత్యామ్నాయాలు పాల బాటిళ్ల ఉత్పత్తి దారులు, సరఫరా దారులు, పంపిణీ దారులు తక్కువ ధరకు వారి ఉత్పత్తులను ఎవరికైనా అమ్మడం లేదా వాటి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం








5. పరిశ్రమ వారు వారి ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహద పడే కర పత్రాలు మరియు సంబంధిత విద్యా సామాగ్రిని తల్లులకు లేదా వారి కుటుంబ సభ్యులకు అందచేయటం




6. పరిశ్రమల వారు వారి ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఉత్పత్తుల పైన గానీ వాటికి సంబంధించిన సమాచార కర పత్రాలలో గానీ తల్లీ బిడ్డ బొమ్మ లేదా సంబంధిత కార్టూన్లు, గ్రాఫిక్స్ ముద్రించి ఉండడం

7. ఆసుపత్రులు/నర్సింగ్ హోమ్ లు / మందుల షాపులలో పరిశ్రమల వారి ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్లకార్డ్స్, పోస్టర్ లను ప్రదర్శించడం



8. పరిశ్రమల వారు వారి ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఆరోగ్య కార్యకర్తలకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక ప్రోత్సాహం మరియు బహుమతులు ఇవ్వటం.

9. సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహణకు, ఉన్నత విద్య అభ్యసించుటకు, పరిశోధనలు నిర్వహించుటకు ఆరోగ్య కార్యకర్తలకు గానీ లేదా వారి సంఘాలకు గానీ ఆర్థిక సహకారం అందించటం







10. పరిశ్రమల వారు వారి ఉత్పత్తుల వ్యాపార అభివృద్ధికి కంపెనీ వారి వాణిజ్య ప్రతినిధులకు కమిషన్ రూపం లో ఆర్థిక సహకారం అందించటం.

# కార్యాచరణపద్ధతులు :

## ప్రభుత్వ పరంగా

1. ఐ.ఎం.యస్ చట్టం “వార్షిక పర్యవేక్షణ” నివేదికకు రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి
2. ఐ.ఎం.యస్ చట్టం “అధీకృత అధికారులు“ గా పనిచేయడానికి సి.యం.ఓలను నియమించాలని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు జారీ చేసింది. ఈ చట్టం యొక్క అమలును పర్యవేక్షించడానికి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్‌కు (ఎఫ్.ఎస్.ఓ) అధికారం ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్.ఎస్.ఓలు, సి.ఎం.ఓలకు శిక్షణ ఇవ్వాలి మరియు ఐ.ఎం.ఎస్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.
3. చట్ట ఉల్లంఘనలు గమనించినట్లయితే తగిన యంత్రాంగాల ద్వారా దర్యాప్తు చేసి ప్రాసిక్యూషన్ ప్రారంభించాలి.
4. ఆరోగ్య సిబ్బంది చట్ట ఉల్లంఘనలను రిపోర్టింగ్ చేయడం తప్పనిసరి చేయాలి. ఇందుకు బి.పి.ఎన్.ఐ వారి మొబైల్ అనువర్తనం “స్తన్పాన్ సురక్ష”ను ఉపయోగించవచ్చు.
5. నైపుణ్యత కలిగిన ఆరోగ్య సిబ్బందిని ఆసుపత్రులలో నియమించాలి.
6. ప్రతి జిల్లాలో ఐ.ఎం.ఎస్ చట్టం పై అవగాహన సెమినార్లు నిర్వహించాలి.
7. సాధారణప్రజలకు ఐ.ఎం.ఎస్ చట్టం అంటే ఏమిటో తెలియజేయడానికి స్థానిక భాషలలో ఐ.ఈ.సి సామాగ్రిని సిద్ధం చేసి అమలు చేయాలి.

## ఆరోగ్య నిపుణులు ఏమి చేయవచ్చు ?

1. ఆరోగ్య నిపుణులు మరియు వారి సంఘాలు ఐఎంఎస్ చట్టాన్ని తు.చ తప్పకుండా పాటించాలి.
2. బేబీ ఫుడ్ కంపెనీలు లేదా వారి ముందు సంస్థలు / మిత్రుల నుండి ఏదైనా స్పాన్సర్ షిప్పులు లేదా ఉచిత బహుమతులు అంగీకరించడం నిరాకరించాలి.

## సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్ ఏమి చేయగలవు ?

1. ఐ.ఎం.ఎస్ చట్టం అమలు గురించి ఫేస్ బుక్ / ఇన్‌స్టాగ్రామ్‌లలో పోస్ట్ చేయడం/ట్వీట్ చేయడం, ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాయడం.
2. చట్టం మానిటర్ గా / వాలంటీర్ గా బి.పి.ఎన్.ఐకి సహకరించడం
3. బి.పి.ఎన్.ఐ వారి “స్తన్పాన్ సురక్ష మొబైల్ యాప్“ ను ఉపయోగించి చట్ట ఉల్లంఘనలను నమోదు చేయడం
4. బి.పి.ఎన్.ఐ వెబ్సైట్ నుండి పిపిటి లు / కరపత్రాలను సేకరించి స్థానిక ప్రాంతంలో అవగాహన సెమినార్ నిర్వహించడం

# RESOURCES

Visit BPNI Website







Indian law to Protect Breastfeeding -spoken tutorial on YouTube

*References*

[1] https://www.who.int/news-room/commentaries/detail/breastfeeding-and-covid-19

[2] India Policy Report 2018 : https://www.worldbreastfeedingtrends.org/uploads/country-data/country-report/WBTi-India-Report-2018.pdf

[3] https://www.bpni.org/world-breastfeeding-protection-day/

[4] The Feeding Fiasco Phase-I - The Sunday Guardian Live by Dr Arun Gupta https://www.sundayguardianlive.com/news/feeding-fiasco-phase

bpni
putting child nutrition at the forefront of social change

Breastfeeding Promotion Network of India (BPNI)
Address: BP-33, Pitampura, Delhi 110 034. Tel: +91-11- 42683059
bpni@bpni.org
http://www.bpni.org
@bpniindia
@bpni.org
https://www.youtube.com/user/bpniindia
idecide4me

**WBW 2021 Telugu Action Folder**
**Resource: BPNI's WBW 2021 English Action Folder**
***Telugu Translation by***

**Dr. K. Kesavulu**
*Central Co-ordination Committee Member - BPNI*
*Civil Surgeon Paediatrician (Retd.)*
*Ex-Medical Superintendent, Govt. District Hospital,*
*HINDUPUR-515 201. A.P.*
*e-mail: doctorkesavulu@gmail.com*

*Special thanks to my beloved*



**Mrs. K. Navitha Sree, Mrs. P. Sukanya Kishan & Mr. T.K. Jayaram** for their Support in Translation

## ABOUT BPNI

The Breastfeeding Promotion Network of India (BPNI) is a 29 years old registered, independent, non-profit, national organisation that works towards protecting, promoting and supporting breastfeeding and appropriate complementary feeding of infants and young children. BPNI works through policy analysis, advocacy, social mobilization, information sharing, education, research, training and monitoring the company compliance with the IMS Act. BPNI is the Regional Coordinating Office for International Baby Food Action Network (IBFAN), South Asia. BPNI also serves as the global secretariat for World Breastfeeding Trends Initiative (WBTi) programme, that analyses policy & programmes and galvanises action at country level in different regions of the world.

## BPNI's ETHICAL POLICY

BPNI does not accept funds or any support from the companies manufacturing baby foods, feeding bottles or infant feeding related equipments. BPNI does not associate with organizations having conflicts of Interest..BPNI request everyone to follow this ethical stance while celebrating World Breastfeeding Week.

**Written and edited by**: Yashika Joshi, Nupur Bidla and Arun Gupta
**Reviewed by** : Rita Gupta
**Designed by** : Amit Dahiya
} wbw2021 English Action Folder

**Acknowledgements**
BPNI thanks the members of the central coordination committee for review, inputs and comments.